ADMISSIONS ARE IN PROGRESS 2024-25

Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.

Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations

INDIRA VIDYALAYA

Nursery to VII class, English Medium

Near Bodrai, Mahabubabad.

Cell: 9701912300, 9705412300

దిన పత్రిక

తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 283 మంగళవారం 08-10-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# తుదిదశకు మావో తీవ్రవాదం



- ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణ
- తీవ్రవాదం అంతానికి కలిసి పనిచేద్దాం
- ఆయుధాలు వదిలేసిన 13 వేల మందికి పైగా మావోలు
- మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో అమిత్ షా

**న్యూఢిల్లీ,అక్టోబర్7:** మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సు దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు తీవ్రవాదం అంతం కోసం అన్ని రాష్ట్రాలు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరింది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలేశారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా.. 723 మంది లొంగిపోయారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగిపోయారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని షా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని ఆయన అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. 'పదేళ్లలో 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుచేశాం. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేశాం. గతంలో హింసాత్మక ఘటనలు 16,400కు పైగా జరిగాయి. ప్రస్తుతం ఇలాంటి ఘటనలు 7,700లకు తగ్గాయని వెల్లడించారు. పౌరులు, భద్రతా బలగాల మరణాలు 70 శాతం తగ్గాయి. హింస ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గాయి. హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీసుస్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి తగ్గింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని అమిత్ షా పేర్కొన్నారు.హింస మార్గంలో ఏం సాధించలేమని.. జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హింస మార్గాన్ని వీడే మావోయిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాటిని వినియోగించుకుని ప్రజల్లోకి రావాలని మావోయిస్టుల కు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు. ఈ సమావేశంలో 2023, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజం అంతం, అర్బన్ నక్సల్స్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మావోయిస్టు కార్యకలాపాలను కట్టడి చేయడంతో పాటు పోలీస్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర చాలా బాగా పనిచేశాయని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వికసిత భారత్ సాధించాలంటే గిరిజనులు, ఆదివాసీలు సైతం అందులో భాగస్వామ్యం కావాలన్నారు. ఃూనీ ప్రభుత్వ ఫలాలు గిరిజనులు, ఆదివాసీలకు అందకుండా మావోయిస్టులు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా మండిపడ్డారు. రహదారులు, టవర్లు, చివరకు విద్య, వైద్యం సైతం వీరికి చేరనివ్వడం లేదన్నారు. అయితే గత కొన్నేళ్లుగా మావోయిస్టు సమస్యను ఎదుర్కొనే విషయంలో మోదీ సర్కార్ గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. 2022లో తొలి సారి మావోయిస్టు హింస కారణంగా జరిగిన మరణాల సంఖ్య 100 కంటే తక్కువ నమోదయిందని వివరించారు. అలాగే మావోయిస్టుల ప్రభావిత గిరిజన ఆదివాసీ ప్రాంతాలకు ప్రభుత్వ ఫలాలు, పథకాలు సైతం వేగంగా చేరుతున్నాయని తెలిపారు.

# వరదనష్టం పనులకు రూ.11,713.49 కోట్లు ఇవ్వండి

- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి..
- ఎల్‌డబ్ల్యుఈలో ఆ మూడు జిల్లాలను తిరిగి చేర్చండి...
- ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచండి..
- అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**న్యూఢిల్లీ,అక్టోబర్7:** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ బిజీ బిజీగా గడుపుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి పనులు, పెండింగ్ నిధులకు సంబంధించిన విషయాలపై డిస్కస్ చేసేందుకు వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఇందులో భాగంగానే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ ప్రక్షాళన, మూసీ సుందరీకరణకు సంబంధించిన వివరాలను ఖట్టర్‌కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఖట్టర్‌తో భేటీకు ముందు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు అతలా కుతలమైన తెలంగాణకు వరద సహాయం పెంచి త్వరగా అందించాలని రేవంత్ అమిత్ షాను కోరారు. దీంతో పాటు సుదీర్ఘ కాలంగా పెండింగ్?లో ఉన్న రాష్ట్ర విభజన అంశాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11, 713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు.

## చెన్నై ఎయిర్ షో సందర్శనలో
# ఐదుగురు మృతి

**ఉక్కపోత కారణంగానే మరణించినట్లు డీఎంకే వివరణ**



**చెన్నై,అక్టోబర్7:** తమిళనాడులోని మెరీనా బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన వైమానిక దళ ఎయిర్ షోలో చోటుచేసుకున్న విషాదంలో ఐదుగురు మృతి చెందారు. దాంతో డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట, నిర్వహణలోపం వల్ల ఈ పరిస్థితి తలెత్తలేదని రాష్ట్ర ప్రభుత్వం ఆ విమర్శలకు బదులిచ్చింది. అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన చాలామంది డిశ్చార్జి అయ్యారని, రాజీవ్‌గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందని డీఎంకే నేత శరవణన్ అన్నాదురై వెల్లడించారు. భారీగా వైమానిక విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆదివారం సుమారు 15 లక్షల మంది వచ్చినట్లు రక్షణదళాలు ప్రకటించాయి. తీరం వెంబడి 14-15 కి.మీ. మేర జనాలు గుమిగూడారు. ప్రారంభ సమయానికే చాలా దారులు మూసుకుపోయాయి. కార్యక్రమం పూర్తవగానే ఎవరూ, ఎటూ వెళ్లలేని పరిస్థితి. బీచ్ రోడ్డులో నీటివసతి లేకపోవడం, ఎండ తీవ్రత పెరగడంతో బాధితుల సంఖ్య పెరిగింది.

## మాల్దీవులకు ఎల్లవేళలా
# భారత్ అండ

- అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు కు ప్రధాని హామీ
- ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి భేటీలో పలు చర్చలు



**న్యూఢిల్లీ,అక్టోబర్7:** మాల్దీవులకు గతంలో మాదిరే భారత్ అండ ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో అండగా ఉంటామని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ , మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మధ్య సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భేటీ అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఈసందర్భంగా మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి మోదీ గుర్తు చేశారు. ద్వీప దేశానికి కష్టమొస్తే.. ఆదుకునే విషయంలో ముందుండే తొలి దేశం భారత్ అని పేర్కొన్నారు. దానిని నిర్ధరించేలా కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి, తొలి లావాదేవీని మోదీ, ముయిజ్జు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ముందుగా ముయిజ్జు, మాల్దీవుల ప్రతినిధి బృందానికి నా ఆహ్వానం. మన బంధం శతాబ్దాల నాటిది. భారత్.. మాల్దీవులకు అతి దగ్గరి పొరుగు దేశం, సన్నిహిత మిత్ర దేశం. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులది కీలక స్థానం. ఈ దేశం కోసం స్పందించే దేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఒక పొరుగు దేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం.

## కాశ్మీర్, హర్యానాల
# ఫలితాలపై ఉత్కంఠ

**రెండు రాష్ట్రాల్లో నేడు ఓట్ల లెక్కింపు**

**న్యూఢిల్లీ,అక్టోబర్7:** జమ్మూ కశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం ఉదయం ప్రారంభం కానుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను సీఈసీ ఏర్పాటు చేసింది. అందుకోసం భారీగా బలగాలను మోహరించింది. మంగళవారం ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. భద్రత చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులతోపాటు భద్రతా దళాలను మోహరించినట్లు తెలిపింది. అలాగే ఓట్ల లెక్కింపు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించింది. తొలుత 7.30 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని స్పష్టం చేసింది. అనంతరం ఈవీఎంలో నమోదైన ఓట్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని సీఈసీ పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా.. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1వ తేదీన జరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 60 శాతంపైగా ఓటింగ్ నమోదయింది. దాదాపు దశాబ్దం తర్వాత జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అదీకూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ ఓటర్ ఏ పార్టీకి పట్టం కడతాడనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలున్నాయని స్పష్టం చేశాయి. లేకుంటే రాష్ట్రంలో హంగ్ ప్రభుత్వం కొలువు తీరే అవకాశముందని పేర్కొంది.ఇక హర్యానాలో సైతం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో అంటే.. అక్టోబర్ 5న జరిగాయి. ఈ ఎన్నికల్లో 60 శాతానికిపైగా పోలింగ్ నమోదయింది.

## కాంగ్రెస్ తీసుకున్న
# ముఖాముఖిని కొనసాగిస్తాం

**ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతాం: తుమ్మల**



**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్7:** పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ తీసుకున్న కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళతామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. బీఆర్ఎస్ కావాలనే ప్రభుత్వంపై విషప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ రుణమాఫీలో ప్రపంచాన్ని మోసం చేసిందన్నారు. ఇప్పటికీ 22 లక్షల మందికి రైతు రుణమాఫీ చేశామని.. ఇంకా 20 లక్షల మంది రైతులకు మాఫీ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.పార్టీ కార్యకర్తలు, సామాన్య ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. నేరేడు చర్ల మండలానికి సంబంధించిన భూమి విషయంలో యాదమ్మ అనే వృద్ధ మహిళ మంత్రికి ఫిర్యాదు చేసింది. దీనిపై వెంటనే స్పందించిన తుమ్మల.. సూర్యాపేట కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని సూచించారు. మరోవైపు ముఖాముఖి కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రికి అర్జీలు పెట్టారు. మొత్తం 95 అర్జీలను మంత్రి తుమ్మల స్వీకరించారు. భూ సమస్యలు, ఉద్యోగాలు, పెన్షన్స్, ఇందిరమ్మ ఇల్లు, పలు సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు అందాయి. కొన్ని సమస్యలపై వెంటనే కలెక్టర్లతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. గాంధీభవన్‌కు వస్తే తమ సమస్యలు తీరతాయని ప్రజలు వస్తున్నారని తెలిపారు. 'మేం నిత్యం రైతుల్లోనే తిరుగుతున్నాం.. ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే మాకు నిరసన సెగ తాకేది కదా. తెలంగాణ ప్రభుత్వం లాంటి ప్రభుత్వం ఎక్కడైనా ఉంటే చూపించాలి.. అధికారం కోల్పోయిన బాధ ఒకరిది.. అధికారంలోకి రావాలనే బాధ ఇంకొకరిది.. తెలంగాణ రుణమాఫీ మోదీకి కనిపించడం లేదా? 18 వేల కోట్ల రుణమాఫీ బీజేపీకి కనిపించడం లేదా? బీజేపీ పాలిత రాష్ట్రాలలో రుణమాఫీ చేసారా? రుణమాఫీ పూర్తి కాగానే రైతు భరోసా నిధులు వేస్తాం అని స్పష్టం చేశారు.

# బూరుగుపాడులో నూతన పాఠశాల భవనం ప్రారంభోత్సవం

## బూరుగుపాడులో నూతన పాఠశాల భావనాన్ని నిర్మించిన చర్ల పోలీసులు

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐ పి ఎస్ చేతులమీదుగా పాఠశాల భవనం ప్రారంభోత్సవం

**తొలి సమయం, చర్ల అక్టోబర్ 07**

సోమవారం చర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని బూరుగుపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐ పి ఎస్ ప్రారంభించారు. మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామమైన బూరుగుపాడులో శిథిలావస్థకు చేరిన గుడిసెలో చదువుకుంటున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని గమనించిన చర్ల పోలీసులు వెంటనే శాశ్వత పాఠశాల భవనాన్ని నిర్మించడం జరిగింది.పోలీసులు తమ గ్రామానికి చేసిన సహాయాన్ని చూసి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులకు క ృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసి ప్రజలను అభివ ృద్ధి మార్గంలో ప్రయాణించేలా చేయడమేలక్ష్యంగా చేసుకొని జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని అన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివ ృద్ధిని అడ్డుకుంటూ,వారిని కనీస సౌకర్యాలకు దూరం చేస్తూ నిషేధిత మావోయిస్టులు తమ స్వార్థ ప్రయోజనాలకు ఆదీవాసీలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు.మావోయిస్టు నాయకులు ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఏ చిన్న కార్యక్రమాన్ని కూడా చేపట్టలేదని ఈ సందర్భంగా తెలియజేసారు.కేవలం వారి పబ్బం గడుపుకోవడానికి మాత్రమే ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా మీటింగ్ లకు తీసుకెళ్లి మైనర్లను,యువతీయువకులను తమ పార్టీలో చేర్చుకుని వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు.కావున నిషేధిత మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని కోరారు.చర్ల సిఐ రాజు వర్మ నేత ృత్వంలో ఏర్పాటు చేసిన ఈ పాఠశాలకు గ్రామంలోని పిల్లలందరూ ప్రతిరోజూ హాజరయ్యి బాగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలు సాధించే విధంగా గ్రామస్తులంతో బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ ద ృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి క ృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ ను,స్వీట్స్,పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై నర్సిరెడ్డి సీఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ బాలక ృష? మరియు ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.




# కులవివక్ష పేదరికాన్ని నిర్మూలించండి



తొలి సమయం,చర్ల అక్టోబర్ 07

## తడికల శివకుమార్ జిల్లా ఇంచార్జ్ బిఎస్పీ

దేశంలో ప్రజలను పట్టి పీడిస్తున్న,కులవివక్ష,పేదరికం నిర్మూలించ కుండా వ్యక్తులను ,ఉద్యమ సంస్థలను నిర్మూలిస్తే సమస్య పరిష్కారం అవుతుందా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి జిల్లా ఇన్ చార్జ్ ప్రశ్నించారు. ఈ మేరకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సంధరరేగా లేఖలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేల సంవత్సరాలుగా దేశ ప్రజలను పట్టి పీడిస్తున్న కుల వ్యవస్థ,పేదరికాన్ని నిర్మూలించ డానికి ప్రజాస్వామ్య యుతంగా ఏర్పడుతున్న ప్రభుత్వాలు కులనిర్మూలనకు,పేదరిక నిర్మూలనకు పాటుపడకుండా మతోన్మా దాన్ని రెచ్చగొడూతు రాజ్యాంగ మౌళిక సూత్రాలను అపహాస్యం చేస్తూ సాగిస్తున్న పాలన ద్వారా దేశం లో అనేక సమస్యలు స్థిరీకరించ బడ్డాయని వాటి మూలంగా నక్సలైట్ వంటి ఉద్యమ సంస్థలు ఏర్పడ్డాయని.,అప్రజాస్వామికంగా రాజ్యాంగ విరుద్దంగా ఆ తరహా సంస్థలు ఏర్పడ్డప్పటికి వాటి భావజాలం నుండి ప్రజల్ని వేరు చేయడానికి శాంతి యుతమైన ,రాజ్యాంగ భద్దమైన పాలన చేయకుండా వారిని అంతమొందిస్తే సమస్య పరిష్కారం ఆవుతుంద నుకోవడం అవివేకం అవుతుందని.రాజ్యాంగ రూపశిల్పి బాబాసా హెబ్ అంభేథ్కర్ చేప్పిన విధంగా కుల నిర్మూలన చేసి ,భూమి ని,పరిశ్రమలను జాతీయం చేస్తే సమస్య పరిష్కారం ఆవుతుందని.అంతే గానీ సమస్య లోతుపాతులు అధ్యయనం చేయకుండా వ్యక్తులను ,సంస్థలను నిర్మూలిస్తే సమస్య పరిష్కారం కాదని.పనిగట్టుకొని తేథీలను నిర?యించుకొని మరీ మావోయిస్ట్ ల ఏరి వేతకు చూపిస్తున్న ఉత్సాహం ప్రభుత్వాలు ప్రజా సమస్యల నిర్మూలనకు చూపితే బావుంటుందని ఎద్దేవా చేశారు.

# పర్యావరణహితానికి క్లాత్ బ్యాగులను వినియోగించాలి




## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**తొలి సమయం, హన్మకొండ,అక్టోబర్ 07**

పర్యావరణ హితానికి క్లాత్ బ్యాగులనే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ లోని కానారేన్స్ హాలులో మెప్మా ఆధ్వర్యంలో తయారుచేసిన పర్యావరణహిత క్లాత్ బ్యాగులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందని, కాబట్టి పర్యావరణహితానికి క్లాత్ బ్యాగులనే వినియోగించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిళ్ల నియంత్రణకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. దీంతో ప్లాస్టిక్ రహిత ప్రాంగణంగా కలెక్టరేట్ ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో తగ్గించుకొని పర్యావరణహిత బ్యాగులు, ఇతర వస్తువులనే వినియోగించాలన్నారు. పర్యావరణహితం కోసం మెప్మా ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగులను తయారుచేసి అందుబాటు ధరలలో తీసుకురావటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్ డాక్టర్ కె నారాయణ, మెప్మా అధికారులు రజిత రాణి, తదితరులు పాల్గొన్నారు.

## మహాశక్తి ఆలయంలో కొనసాగుతున్న

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- 5వ రోజు మహా చండీ దేవిగా (స్కందమాత ) అమ్మవారి దర్శనం**

**- ప్రత్యేకంగా పండ్లతో అమ్మవారి అలంకరణ - అమ్మవారి దర్శనం కోసం వేలాదిగా తరలివచ్చిన భక్తులు**







**తొలి సమయం, కరీంనగర్, అక్టోబర్ 07**

కరీంనగర్ మహాశక్తి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం( 5వ రోజు) అమ్మవారు మహా చండీ దేవిగా (స్కందమాత ) దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా పండ్లతో అలంకరించారు. దేవి దర్శనం కోసం కరీంనగర్ పార్లమెంటు పరిధితో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తుల తాకిడితో ఆలయం పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి.ఇక అమ్మవార్ల ఆలయం భవానీ మాల వేసుకున్న భక్తులతో సందడిగా మారింది. అమ్మవారి నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. మరోవైపు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కపూర్ భవానీ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజల సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించి, సమస్యలను అడిగితెలుసుకున్నారు.



# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం, హన్మకొండ అక్టోబర్ 07**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలను అందించగా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను ఆయా శాఖల అధికారులు పరిష్కారానికిచర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 79 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్ డాక్టర్ కె నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన మావోయిస్టులకు చెక్కులు అందచేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**తొలి సమయం, చర్ల అక్టోబర్ 07**

సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల లొంగిపోయిన ఐదుగురు మావోయిస్టు సభ్యులకు రివార్డు నగదును చెక్కుల రూపంలో అందజేశారు.చర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చెక్కులు అందజేసిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే మావోయిస్టులకు ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను,పునరావాస సహాయాన్ని అందించే విధంగా పోలీస్ శాఖ తరపున బాధ్యత తీసుకుంటామని తెలిపారు.కావున నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు,సభ్యులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి టి.సాయి మనోహర్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సీఐ రాజువర్మ మరియు ఎస్సై నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఇటీవల లొంగిపోయి చెక్కులను అందుకున్న వివరాలు

1).మడివి సోమమ్మ,సునీత గంగి వైఫ్ ఆఫ్ లింగా, ఆర్ /ఓ పొట్ట మంగు 4,00,000/-

2). మడకం లింగాఏరాకేష్ సన్ ఆఫ్ చుక్కా,ఆర్/ఓ పొట్ట మంగు4,00,000/

3). మడివి భద్రయ్యఏభుద్రఏక ృష? సన్ ఆఫ్ భీమయ్య,ఆర్ / ఓ ఎర్రంపాడు 4,00,000/

4). కట్టం పొజ్జయ్య సన్ ఆఫ్ గంగ, ఆర్ / ఓ పుట్టపాడు 40,000/-.

5). కల్మ బుద్ర సన్ ఆఫ్ దూల,ఆర్ / ఓ పుట్టపాడు20,000/

# మహిళ మ ృతికి కారణమైన ఆర్ఎంపీపై చర్యలు తీసుకోండి

**తొలి సమయం, చర్ల అక్టోబర్ 07**



సోమవారం చర్ల మండలం చిమలపాడు గ్రామంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సమావేశానికి జి ఎస్ పి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం.వరప్రసాద్ అధ్యక్షత ములుగు కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం.ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ.ఏజెన్సీలో ఆర్ఎంపీలు వచ్చీరాని వైద్యం చేస్తూ అమాయకపు ఆదివాసులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఇందుకు నిదర్శనమే ఆదివారం రోజు రాత్రి ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఎదిర గ్రామానికి చెందిన యాలం గంగోత్రి (22) ఆర్ఎంపి వైద్యం వికటించి మహిళ మ ృతి చేదిందని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలో వైద్య అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఆర్ఎంపీల ఆగడలు రోజురోజుకి పెరుగుతూనే ఉన్నాయని,అధికారులు ఇలాంటి ఘటన పుణరావ ృత్తి కాకుండా ఆర్.ఎం.పి ప్రైవేట్ ఆసుపత్రి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు,మ ృతి చెందిన ఆదివాసి మహిళ జ్వరం విషమించినా కూడా కాసులకి కకుర్తి పడి ఆర్ఎంపీ తెలిసితెలియని వైద్యం చేశాడని అన్నారు.డాక్టరు వ ృత్తిలో ఉంటూ ఇలాంటి అగత్యాలకు పాల్పడకుండా ప్రతి ఒక్క ఆర్ఎంపీ వైద్యశాలపై డిఎంహెచ్ఒ పరివెక్షించలని అన్నారు.చనిపోయిన ఆదివాసి మహిళకు నష్టపరిహారం అందేలా చూడాలని,అలాగే ప్రైవేట్ దవాఖాన పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ అధ్వర్యంలో రాస్తారోకో నిర్వహింస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్షిక అనిల్,వంశీ,తనీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన బుక్ లెట్ ను ఆవిష్కరించిన కలెక్టర్

**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 07**



రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించి జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవల వివరాలతో కూడిన బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆవిష్కరించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కానారేన్స్ హాలులో ఆరోగ్యశ్రీ పథకంలో అందించే శస్త్ర చికిత్సలు, థెరపీల వివరాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన బుక్ లేట్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా అందించే శస్త్ర చికిత్సలు, థెరపిల వివరాలను కలిగిన బుక్ లేట్ ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మానుకోట జిల్లా కాంగ్రెస్‌లో రాజుకుంటున్న నాయకత్వ పోరు

**గత వారం రోజులుగా ఓ రాష్ట్ర స్థాయి నాయకుడినే టార్గెట్ చేస్తూ మీడియాలో పలు కథనాలు, ఘాటు మాటలు..**

**ఎమ్మెల్యే, ఎంపీ, మౌనం అంగీకారానికి నిదర్శనమా!**

**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్7:**
మానుకోట జిల్లా కాంగ్రెస్. గ్రూపులు ఉన్నాయా! ఉంటే ఎన్ని గ్రూపులు ఉన్నాయి, ఏ గ్రూపు బలంగా ఉంటుంది! అనే బలమైన చర్చతో పాటు, పలు ప్రశ్నలు జిల్లా కాంగ్రెస్ లో సర్వత్రా వ్యక్తతున్నాయి... ఓరాష్ట్ర స్థాయి నాయకుడే జిల్లా కాంగ్రెస్ లో చక్రం తిప్పుతున్నాడు, జిల్లా పార్టీలోని ప్రతి అంశంలోనూ అంతా తానై నడిపిస్తున్నాడని. ఆయన జోక్యం ఇలాగే కొన సాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నష్టపోతదంటూ.. వివిధ పత్రికల్లో ఎలక్ట్రాన్ మీడియాలో కథనాలు వీడియోలు వస్తున్నాయి, ఇవి రాపిస్తున్నారా, లేక మీడియానే రాస్తున్నదా, అనే విమర్శలు ఉన్నాయి మీడియా వేదికగా జరుగుతున్న నిశ్శబ్ద యుద్ధంపై ఎమ్మెల్యేల,ఎంపీ మౌనం వెనుక మతలబు ఏమిటి అంతా తానై చక్రం తిప్పుతున్న నాయకుడు ఎవరు, మెయిన్ స్ట్రీమ్ మీడియ లో భారీ కథనాలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి, అతను ఎవరై ఉంటారు, అనే అన్వేషణ జిల్లా ప్రజల్లో ఉత్కంఠకు గురిచేస్తోంది, ఆశ మాశగా కాకుండా ఘాటు మాటలతో వేడెక్కిస్తూ విమర్శిస్తున్నారు.. వస్తున్న కథనాలను అనుసరించి కూజాడగా ఆ నాయకుడిని వివరణ కోరగా పల్లెటత్తు మాట జారకుండా జాగ్రత్త పడుతున్నారు.

**ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ బర్త్ డే రోజున రెండుగా చీలిన కేసముద్రం కాంగ్రెస్ పార్టీ...**

శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకల్లో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయి కేక్ కట్ చెయ్యడం ఆసక్తిని రేపుతోంది రెండు గ్రూపుల్లో సంఖ్యాపరంగా బలమైన గ్రూపును ఎన్నుకొని ఎమ్మెల్యే బర్తడే కేక్ కట్ చేసి, ఇంకో గ్రూపుతో కనీసం మాటైనా మాట్లాడకుండా వెళ్లిపోయిన సంఘటన ఆధారంగా మానుకోట కాంగ్రెస్ లో ఏదో బలమైన అసమ్మతి కొనసాగుతోంది అనడానికి తావిస్తోంది... కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకం ఏకపక్ష నిర?యం తీసుకోవడం వలన్నే మండలం కాంగ్రెస్ లో గ్రూప్స్ ఏర్పడ్డాయని తెలుస్తోంది కనుక ,బాధ్యతల స్వీకరణ కార్యక్రమము ఘనంగా జరగడానికి బదులు పేలవంగా జరిగింది అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, ఆ నియామకం ఇష్టం లేని సంఖ్యాపరంగా బలమైన క్యాడర్ ఒకపక్క జమయ్యారు, ఇదే సమయంలో ఓ కంత్రి నాయకుడు కాంగ్రెస్ పార్టీ చక్రం తిప్పుతున్నాడు. పార్టీ భవిష్యత్తులో



నష్టపోతుంది అనే కథనాలు కూడా రావడం ఆధారంగా జిల్లా కాంగ్రెస్ లో గ్రూపులు ఉన్నాయి అనేది పక్కా తెలుస్తోంది.. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎంపీ, పెదవి విప్పకుండా మౌనంగా ఉండడం, కేసముద్రం మండలంలో శాసనసభ్యులు తన బర్త డే సందర్భంగా ఒక గ్రూపును ఆశ్రయించి కేక్ కట్ చేసి సంబరాలు ముగించుకొని.. ఇంకో గ్రూపును మందలించకుండా పోవడం, మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి శాసనసభ్యులు డుమ్మా కొట్టడం,పై మారుతున్న సమీకరణాలను అనుసరించి కంత్రి లీడర్ పై జిల్లా కాంగ్రెస్ పార్టీలోనూ,అటు అధినాయకత్వంలోనూ సానుకూల ద ృక్పథం ఉన్నది అనడానికి బలమైన తావిస్తోంది. అనే విశ్లేషణలు కూడా కొనసాగుతున్నాయి..

# ఆంధ్రోళ్ల ఉచ్చులో పడొద్దు

**- తెలంగాణ అస్తిత్వానికే దెబ్బ - బహుజనుల బిడ్డను కాపాడుకుందాం**

**- తెలంగాణలో ఉన్న కొందరు సంకరజాతి..**

**కచరాగాళ్ల అండతో సురేఖమ్మపై ఆంధ్రోళ్లు చేస్తున్న దాడి**

**- ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో పగ సాధింపు**



**తొలి సమయం భూపాలపల్లి అక్టోబర్ 7 :** ఆంధ్రోళ్ల ఉచ్చులో తెలంగాణ ప్రజలు పడొద్దని..తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ పౌరులుగా మన అందరిపై ఉందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు బండి రఘుపతి గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో ఉన్న కొందరు సంకరజాతి..కచరాగాళ్ల అండతో అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖమ్మపై ఆంధ్రోళ్లు చేస్తున్న దాడిని తెలంగాణ వాదులుగా ప్రతి ఒక్కరు ఖండించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ కన్వెన్షన్ అక్రమ కట్టడాన్ని కూల్చివేయడంతో పగ సాధింపు చర్యల్లో భాగంగా ఆంధ్ర వలసవాదులు తెలంగాణ బహుజనుల ఆడబిడ్డయినటువంటి కొండా సురేఖమ్మపై ఆంధ్ర సినీ హీరోలాంత ముకుమ్మడిగా దాడి చేయడం వెనుక తెలంగాణలో చిల్లర బొల్లర గాళ్లు ఉన్నారని మండిపడ్డారు. ఆంధ్రలో మాజీ సీఎం చంద్రబాబు సతీమణిని ఉద్దేశించి అసెంబ్లీ సాక్షిగా నీచంగా తిట్టుకున్నప్పుడు ఈ ఆంధ్ర హీరోలంతా ఎక్కడున్నారని ఆయన ప్రశ్నించారు. సురేఖమ్మ ఎవరి భావాలనైనా నొప్పించినట్లయితే అన్న మాటలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించిన కూడా ఈ దాడి ఆగట్లేదు అంటే.. ఈ చిత్ర విచిత్రమైన పరిశ్రమతోటి తెలంగాణకు నష్టమే కానీ..అనా పైసా కూడా లాభం లేదని..అలాగే ఆ చిత్ర పరిశ్రమలో చెప్పుకో తగ్గట్లు ఎదిగిన హీరో తెలంగాణలో లేదని, ఈ అక్రమ మూకలు తెలంగాణ అస్తిత్వంపై చేస్తున్న దాడిని తీవ్రంగా వ్యతిరేకించి, ఈ ఆంధ్ర నటులకు బుద్ధి వచ్చేలా తెలంగాణ సమాజమంతా ఒకటవ్వాలని, వీళ్ళ చర్యలను తిప్పి కొట్టాలని, బడుగు, బలహీన వర్గాల ఆడపడుచుకు అండగా నిలవాలని, తెలంగాణ వాదాన్ని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# పేదింటి సరస్వతి పుత్రికకు..లక్ష్మీ కటాక్షం లేకపాయె

**-ఈ పేదింటి విద్యా కుసుమాన్ని ఆరిపోనియ్యకండి**

**-దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి**

**-నీట్ లో మెరిసి..ఎంబిబిఎస్ సీటు సాధించిన సరిగోమ్ముల నిఖిల**

**-నిఖిలను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు**



**తొలి సమయం భూపాలపల్లి అక్టోబర్ 7:**
పేదింటి సరస్వతి పుత్రికకు..లక్ష్మీ కటాక్షం లేకపోవడంతో..ఈ విద్యా కుసుమాన్ని ఆరిపోనీయకుండా..దాతలు ముందుకు వచ్చి ఆదుకొని కాబోయే డాక్టర్ అమ్మకు చేయూతనిచ్చి, మీ దీవెనలను అందించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన సరిగోమ్ముల శోభారాణి-బాబు దంపతులకు 08 అక్టోబర్ 2004న జన్మించిన కుమార్తె నిఖిల చిన్నప్పటి నుంచే చదువులో రాణించేది. బహుజన కుటుంబంలో జన్మించిన నిఖిల తల్లిదండ్రులు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేవారు. వారి కుమార్తె చదువులో రాణిస్తుండడంతో ఎలాగైనా ఉన్నత చదువులు చదివించాలనే పట్టుదలతో తల్లిదండ్రులిద్దరూ ఎండనక, వాననక కూలీ పనులు చేసుకుంటూ నిఖిలను చదివించారు. ఈ క్రమంలో నిఖిల 1వ తరగతి నుండి 4వ తరగతి వరకు సిఎస్ఐ మొగుళ్ళపల్లిలో, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చిట్యాలలో, ఇంటర్మీడియట్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల హసన్ పర్తిలో, ఆ తర్వాత నీట్ పరీక్ష రాసి ఆల్ ఇండియాలో 2లక్షల 20వేల 544వ ర్యాంక్ సాధించి వనపర్తిలో ఎంబీబీఎస్ సీటు పొంది..పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు..విద్య నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చింది. కాగా ఈ సరస్వతీ పుత్రికకు లక్ష్మీ కటాక్షం లేకపోవడంతో..ఎంబిబిఎస్ చదవడానికి ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో ఈ పేదింటి విద్యా కుసుమాన్ని ఆరిపోనియ్యకుండా ఆదుకోవడానికి దాతలు ముందుకు వచ్చి 9704970626 అనే ఫోన్ నెంబర్ కు ఫోన్ పే చేయగలరని తల్లిదండ్రులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ఈ సందర్భంగా ఎంబిబిఎస్ సీట్ సాధించిన నిఖిలను టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, టీడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘం మండల అధ్యక్షుడు నిమ్మల భద్రయ్య, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ కట్కూరి ఐలయ్య, టిడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘం నాయకుడు రమేష్ తదితరులున్నారు.

## నియోజకవర్గంలో మంచి నాయకున్ని కోల్పోయింది

**శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**



**సమయం మహబూబాబాద్ అక్టోబర్ 7:**
ఇటీవల మ ృతి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ విషయము విధితమే.. సోమవారం మంత్రి సీతక్క ఉదయ్ చందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప నాయకున్ని కోల్పోయింది అన్నారు. ఆయనతో రాజకీయంగా 20 సంవత్సరాలుగా అనుబంధం ఉన్నదని అన్నారు.. అక్కా అని ఆప్యాయంగా పిలిచే వారన్నారు తక్కువ సమయంలోనే గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న వ్యక్తి అని కొనియాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ఒక మంచి వ్యక్తిని కోల్పోయిందని గుర్తు చేశారు ఆమెతో పాటు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎడ్ల రమేష్ మున్సిపల్ కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి యాకూబ్,హారుణ్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజయ్య,చారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు దండ వెంకటేశ్వర్ రెడ్డి ఓదార్పు



**జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 7 :**
మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మ్యాకల ఎల్లమ్మ (75), ఈరోజు అనారోగ్యంతో మ ృతి చెందిన వనపర్తి లచ్చుమ్మ (80) ల కుటుంబాలను పిడిసిల్ల మాజీ ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి ఓదార్చారు మరణించిన వనపర్తి లచ్చుమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సానుభూతి తెలిపారు అదేవిధంగా మ్యాకల ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మ ృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి..తమకు అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారెడ్డి, కూస సుమన్, చర్లపల్లి శ్రీధర్, కత్తుల నాగరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి లైవ్ ఐక్యవేదిక ప్రసిడెంట్ డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్‌ను కలిసిన హనుమకొండ శాఖ



**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 7 :**
మహబూబాబాద్ జిల్లాలో మర్యాదపూర్వకంగా లంబాడి లైవ్ ఐక్యవేదిక వ్యవస్థాపకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ను ఆ సంఘం యొక్క హనుమకొండ శాఖ గౌరవపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా నుండి లంబాడి లైవ్ ఐక్యవేదిక స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బానోత్ రవీందర్ నాయక్ నివాస్ న్యూస్ చైర్మన్ బోడా ప్రకాష్ నాయక్ వరంగల్ ఉమ్మడి జిల్లా జోనల్ కాకతీయ కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ అజ్మీర వెంకటేష్ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ భూక్య మోహన్ నాయక్ హనుమకొండ జిల్లా యూత్ వింగ్ కరంతోట్ తిరుపతి నాయక్ మహబూబాద్ నాయకులు హచ్చులాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విజయవంతం చేయించిన ఉమ్మడి జిల్లా కోర్డినేటర్ లావుడియా రాజు నాయక్ కు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## అసెంబ్లీలో విజయం సాధిస్తున్న కాంగ్రెస్

**ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌కు పట్టం కట్టబోతున్నారు**

**కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం**

**చెన్నై,అక్టోబర్7:** హర్యానా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో గెలుపెవరిదో కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం తేల్చిచెప్పారు. కాంగ్రెస్ చిరకాల విధానాలను ప్రజామోదం కనిపిస్తోందన్నారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ధీమా వ్యక్తం చేశారు. చిరకాలంగా కాంగ్రెస్ పార్టీ ఏ విధానాలకు కట్టుబడి ఉందో వాటిని ప్రజలు ఆమోదించనున్నారు. కొద్దికాలం వేరే వాళ్ల సిద్ధాంతాలు, విధానాలు గెలిచినట్టు కనిపించ వచ్చు. అయితే దీర్ఘకాలంలో కాంగ్రెస్ పార్టీ విధానాలు, సిద్ధాంతాలకు ప్రజామోదం ఉంటుంది. నా వాదనకు హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలే బలం చేకూరుస్తాయని ఆశిస్తున్నాను‘ అని చిదంబరం అన్నారు. చెన్నై ఎయిర్ షో సందర్భంగా తీవ్ర ఉష్ణోగ్రతలు, ఇతర మెడికల్ కండిషన్ల కారణంగా ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్ట కరమని చిదంబరం అన్నారు. మృతుల కుటుంబాలకు తమిళనాడు ప్రభుత్వం పెద్దమనసుతో పరిహారం ఇస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. కాగా, హర్యానా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడనున్నాను. హర్యానాలో కాంగ్రెస్ విజయం ఖాయమని, జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి తమ ప్రత్యర్థుల కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి.

# అత్యంత వైభవంగా దుర్గా హెూమం చేసిన దంపతులు





**తొలి సమయం, వేములవాడ, అక్టోబర్ 07**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం పట్టణంలోని(సుభాష్ నగర్) లెవన్ టైగర్స్ యూత్ సభ్యులు నెలకొల్పిన దుర్గామాత వద్ద దుర్గా హెూమ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా సరిపెల్లి సాయికిరణ్, పంపరి శివేష్,మేడిశెట్టి రోహిత్ లు నిలిచి భక్తి భావాన్ని చాటుకున్నారు.

ఈ హెూమ పూజా కార్యక్రమంలో బుర్ర భీమ్ శంకర్ శ్రీనిత్య,అనగల్ల శివ సౌమ్య,ముత్యాల వినోద్ లాస్య, పెరిక శివక ృష? విశాలి దంపతులు పాల్గొని సేవలో తరించారు.

# మోడీ తిరోగమన నిర్ణయాలు!

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్,**
దేశంలో తిరోగమన రాజకీయాలను మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ గురివింద సామెతలా..తన తప్పులను పక్కన పెట్టి ఎదుటి పక్షాలను విమర్శిస్తూ పోతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు దాటినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. ప్రజలను విడిచి పాలన సాగిస్తున్న ఏకైక పార్టీకి మోడీ నాయకత్వం వహిస్తున్నారు. అయితే తమకుతాము బ్రహ్మాండంగా పనిచేస్తున్నా మని, మంచి పాలన అందిస్తున్నామని చంకలు గుద్దుకుంటున్నారు. ధరల పెరుగుదుల, రూపాయి విలువ పడిపోవడం, పెట్రో ధరలు పెరగడం, బంగారం ధరలు పెరగడం, సిమెంట్ ధరలు పెరగడం, కూరగాయల ధరలు పెరగడం, నిత్యాసవర ధరలు పెరగడం, ఇళ్ల నిర్మాణాలు అందుబాటులో లేకపోవడం వంటివన్నీ మోడీ సాధించిన విజయాలుగా చెప్పుకోవాలి. ఇవన్నీ మరచి తెలంగాణలో రుణమాఫీ కాలేదని ఆరోపణలు చేయడం దారుణం కాక మరోటి కాదు. కరోనాలో లక్షల మంది చనిపోతే పట్టించుకోని దౌర్భాగ్యం చూశాం. చనిపో యిన కుటుంబాల లెక్కలను తక్కువ చేసిన వైనం చూశాం. మోడీ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగం పెరుగు తోంది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఉన్న పరిశ్రమలను తెగనమ్ము తున్నారు. రూపాయి విలువ పడి పోవడంతో అంతర్జాతీయంగా మారకం ధరలు పెరిగాయి. వంటనూనెల ధరలు పెరుగుతున్నా పట్టించు కోవడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమ్యలే తప్ప పరిష్కార మార్గాలు కనపించడం లేదు. అందుకే మోడీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏదో చేస్తార్న భ్రమలు తొలగిపోతున్నాయి. పదేళ్లలో చేయలేని వారు మరో ఐదేళ్లలో చేస్తారన్న ఆశలు లేవు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతోంది. జిఎస్టీ భారం అంతా ఇంతా అని చెప్పడానికి లేదు. కాబూలీవాలా లాగా నెలకు ఎంత జిఎస్టీ వసూళ్లు పెరిగాయన్న లెక్కలు చూసుకుని మురిసి పోతున్నారు. జిఎస్టీ భారం తలకు మించి కావడంతో దానిని కట్టకుండా ఎగవేద్దామన్న ధోరణిలో వ్యాపారాలు సాగుతున్నాయి. అందుకే ఏదైనా వస్తువుతు కొనుగోలు చేస్తే జిఎస్టీతోనా...లేకుండానా అని వ్యాపారులు అడుగుతున్నారు. దీనిని గుర్తించకుండా గుడ్డిగా జిఎస్టీ అమలు చేస్తున్న తీరు ఆక్షేపణీయం. అందుకే మోడీ ఏకపక్ష నిర్ణయాలు, నిరంకుశ విధానాల కారనంగా ప్రజలు ప్రత్యమ్నాయం గురించి ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మళ్లీ పుంజుకుంటోంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి 240 సీట్లు మాత్రమే ఇవ్వడం వెనక ప్రజల్లో ఉన్న ఆగ్రహావేశాలు గుర్తించడం లేదు. ఇప్పుడు హర్యానా,కాశ్మీర్‌లలో కూడా బిజెపి వ్యతిరేకత కానవస్తోంది. బీహార్‌లో కండువాలు మారుస్తున్న నితీశ్ కుమార్ తీరుపైనా వ్యతిరేకత పెరుగుతోంది. మహారాష్ట్రలోనూ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ప్రజలు హిందుత్వ ఒక్కటే కోరుకోవడం లేదు. దానితో పాటు బతకాడానికి అవసరమైన పరిస్థితులు కావాలని చూస్తున్నారు. అవన్నీ లేనప్పుడు హిందుత్వ అన్నం పెట్టదని పాలకులు గుర్తించాలి. ఇవన్నీ ఆసరాగా చేసుకుని విపక్షాలు ఏకమవుతున్నాయి. అలాగే ఒక్కో రాష్ట్రంలో ఉన్న పార్టీలకు తోడు కొత్త పార్టీలు పుట్టుకుని వస్తున్నాయి. బీహారా రాజకీయాలను తీసుకుంటే అక్కడ నితీశ్‌తో కలసి అధికారంలో ఉన్న బిజెపి పెద్దగా ఏమీ చేయలేకపోతున్నది. దీంతో ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీతో ఆశలు కల్పిస్తున్నారు. ప్రచారకర్తగా, సలహాదారుగా ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక రాజకీయపార్టీని ఆరంభించి బిహార్ ఎన్నికల బరిలోకి దిగారు. ఎన్నో రాజకీయపక్షాలను గద్దెనెక్కించిన తాను, ప్రజల హృదయాలను గెలవలేనా? అన్న విశ్వాసం తో అక్టోబర్ 2 గాంధీజయంతినాడు 'జన్ సురాజ్' పార్టీని ప్రకటించారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అన్ని స్థానాల్లోనూ పోటీచేసి, అధికం గెలిచి, అధికారాన్ని కైవసం చేసుకోగలనన్నది ఆయన విశ్వాసం. తనమీదతనకు అంత నమ్మకంతోపాటు, బిహార్ ప్రజలమీద ఆయనకు అంత విశ్వాసం ఉందని ప్రకటించుకున్నారు. ఇదంతా ఓ రకంగా చెప్పాలంటే నితీశ్, బిజెపి కూటమి వైఫల్యమనే చెప్పాలి. ఇప్పటికే ఉన్న నిషేధాన్ని తొలగించి మద్యాన్ని ప్రవహింపచేస్తానని ఆయన ప్రకటించాడు. అంటే ప్రజలు మద్యాన్ని కోరుకుంటున్నారు కానీ, నిషేధం కాదని గ్రహించాడు. ఓట్ల కోసం ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు అందరూ అవలంబిస్తున్నారు. బిహార్‌లో మద్యనిషేధం అమలు మీద భిన్నాభి ప్రాయాలున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన నిర్ణయం సూపర్ హిట్ అని ఎలాగూ చెప్పుకుంటారు. మహిళలు నితీశ్‌ఫోటోను ఆరాధిస్తున్నారని, నిరుపేదల కుటుంబాలు బాగుపడి, కాస్తంత దాచుకుంటు న్నాయని ఆయన పార్టీ ప్రచారం చేసుకుంటుంది. ఈ పరిస్థితుల్లో, తాను బిహార్‌లో అధికారంలోకి వచ్చిన పావుగంటలో మద్యనిషేధాన్ని ఎత్తేస్తానని, రాష్ట్రంలో కుప్పకూలిన విద్యారంగాన్ని ఉద్ధరించడానికి ఆ సొమ్మును ఖర్చుచేస్తానని పీకే ప్రకటించారు. మద్యం అమ్మకాలద్వారా వచ్చే రాబడి ఎంత, విద్యారంగాన్ని బాగుచేయడానికి ఐదేళ్ళకాలంలో ఎంతకావాలన్న జమాఖర్చులు ఆయన ప్రజలకు విప్పిచెప్పారు. బిహార్‌కు రావాల్సిన డబ్బును మోదీ తన గుజరాత్‌కు తరలించుకుపోతున్నాడని, కేంద్రం నుంచి బిహార్‌కు రావ్వాల్సినదాన్ని రాష్ట్రనేతలు సాధించడం లేదని కొన్ని విమర్శలు సైతం పీకే చేశారు. అంటే బీహార్‌కు పెద్దగా కేంద్రం నిధులు ఇవ్వడం లేదన్నది గమనించవచ్చు. అలా ఏ ఇతర రాష్ట్రానికి కూడా పెద్దగా ఖర్చు చేయడం లేదు. తెలంగాణకు దమ్మిడీ ఇవ్వడం లేదు కానీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కర్నాటకలో అక్రమాలకు పాల్పడి అధికారం కోల్పోయాక ఇప్పుడు అక్కడ మళ్లీ అధికారం కోసం కుత్సిత రాజకీయాలు మొదలు పెట్టారు. ఇలాంటి రాజకీయాలను ప్రజలు ఎంతోకాలం సహించరు. ప్రజలకు మేలు చేయని నిర్ణయాలను స్వాగతించరని మోడీ ద్వయం ఎంత త్వరగా గుర్తిస్తే..దేశానికి అంత మంచిది.

## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**కల్పవృక్ష వాహన సేవలో దర్శనమిచ్చిన శ్రీవారు**

**మాడవీధుల్లో ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శనలు**

**నేటి గరుడోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేసిన టిడిడి**

**తిరుమల,అక్టోబర్7:** కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుమల మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కల్పవృక్ష వాహనంపై శ్రీవారి వైభవాన్ని తిలకించి భక్తులు పులకించిపోయారు. రాత్రి స్వామివారికి సర్వభూపాల వాహనసేవ జరగనుంది. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. దీంతో గోవిందనామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతున్నాయి. భక్తులు వాహన సేవలను తిలకించి భక్తిపారవశ్యంలో మునిగి తేలుతున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరువీధులు భక్తులతో నిండిపోయి. గోవింత నామస్మరణలతో మారుమోగుతున్నాయి. తిరుమల శ్రీనివాసుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వివిధ కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రధానంగా.. శ్రీవారికి ఘనంగా నిర్వహించే గరుడ వాహనసేన మంగళవారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11గంటల వరకు జరగనుంది. ఈ గరుడ వాహన సేవ కోసం టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గరుడసేవను తిలకించేందుకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా పోలీసులు, టీటీడీ భద్రతాధికారులతో కలిసి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. దానిలో భాగంగా.. నేటి అర్ధరాత్రి నుంచి కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాలను నిషేధించటంతో పాటు, కొండ కింద అలిపిరి దగ్గర వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ సేవకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. మాడవీధుల గ్యాలరీ రెండు లక్షల మంది భక్తులు వాహనసేవను తిలకించేందుకు వీలు ఉందని చెప్పారు. క్యూలైన్ల నుంచి మాడవీధుల కూడలికి పెద్దసంఖ్యలో భక్తులు చేరుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తులకు అన్న ప్రసాదాలు, పాలు, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేస్తామని వెల్లడించారు. అలాగే.. గరుడ సేవను తిలకించేందుకు మాడవీధుల్లో బయట ఉన్న భక్తులకు టీవీ స్క్రీన్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీవారి గరుడ సేవకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. ఐదు వేల మంది పోలీసు బలగాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గరుడ సేవ రోజున మూడున్నర లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్లు చెప్పారు. సీసీ కెమెరా నిఘాలో తిరుమల మొత్తం మానిటరింగ్ చేస్తామన్నారు. మరోవైపు.. తిరుమలలో ఎనిమిది వేల వాహనాలకు మాత్రమే పార్కింగ్ సదుపాయం ఉందని, మిగతా వాహనాలను తిరుపతిలో ఏర్పాటు చేసిన ఐదు హోల్డింగ్స్ పాయింట్స్‌లో పార్కింగ్ చేసుకొని.. అక్కడి నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుమలకు రావాలని ఎస్పీ సుబ్బారాయుడు సూచించారు.

# ప్రజాపాలనలో విద్యకు అత్యధిక ప్రాధాన్యం

**- ప్రతి స్కూల్‌కు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం**

**- శానిటేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయింపు - బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం**



**హైదరాబాద్,అక్టోబర్7:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇప్పటికే పాఠశాలలో 1100 కోట్లతో 25 వేల స్కూల్‌లకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. గత 10 సంవత్సరాలుగా బదిలీలు, ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయ లోకానికి 19 వేల ప్రమోషన్లు ,35 వేల బదిలీలు చేపట్టామని తెలిపారు. ప్రతి స్కూల్‌కు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని.. డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. శానిటేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. నగరంలోని బంజారాహిల్స్ కొమురంభీమ్ భవన్‌లో తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశం సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుకులాల పరిస్థితి పై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో హాస్టల్స్, గురుకులాలు ఎదుర్కుంటున్న సమస్యలపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కింది స్థాయి నుంచి పై వరకు ఉన్న అధికారులు బీసీ సంక్షేమ శాఖ గౌరవాన్ని కాపాడాలన్నారు. గత దశాబ్ద కాలంగా నిరుత్సాహంలో ఉన్న మోడల్ స్కూల్ టీచర్లకు కూడా బదిలీలు చేపట్టామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్కూల్‌లో 9 వేల నియామకాలు చేపట్టామని.. కొత్తగా నియామకాలు అయిన వారిని కూడా ఎలాంటి పైరో లేకుండా బదిలీలకు అవకాశం ఇవ్వడం లేదని వెల్లడించారు. నిన్ననే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ భవనాల నమూనా విడుదల చేశారన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉన్న మాదిరి వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ నెల 11న శంఖుస్థాపన చేసుకుంటున్నామని.. ఈ సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ భవనాలకు రూ.5 వేల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గురుకుల పాఠశాలలకు రావడానికి పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారన్నారు. గురుకులల్లో స్పోర్ట్స్ , కల్చరల్ యాక్టివిటీస్ పెంచాలని సూచించారు. అధికారుల పనితీరు మెరుగుపడాలన్నారు. ÷ూష్ట్రంలో గురుకులాల్లో 98 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైందన్నారు. 326 గురుకుల పాఠశాలలో 21 మాత్రమే సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగిలినవి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని చెప్పారు. దసరాలోపు వాటి 50 శాతం అ÷-దదెలు చెల్లిస్తామని.. వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించేలా యాజమానులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. గురుకులాల్లో చెత్త, గడ్డి లేకుండా ఉండడానికి ఉపాధి హామీ ద్వారా శుభ్రపరచాలని కలెక్టర్‌లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. క్షేత్ర స్థాయిలో మీరు ఎదుర్కుంటున్న సమస్యలు మా దృష్టికి తీసుకురావాలి. అధ్యాపకులు నిరంతరం శ్రనిస్తున్నారన్న పేరు తెచ్చుకోవాలి.. ఈనెల 9 వ తేదిన డీఎస్సీ ద్వారా ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సెక్రటరీ సైదులు, ఎంబీసీ కార్పోరేషన్ ఎండీ అలోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు, అడిషనల్ డైరెక్టర్ చంద్ర శేఖర్, జాయింట్ డైరెక్టర్ సంధ్య, నాయి బ్రాహ్మణ ఎండీ ఇందిరా ,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , డిబిసిడివోస్, ఏడిబిసిడివోస్, ఆర్సివోస్, డిసివోస్, ప్రిన్సిపల్స్ , హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## అఖిలభారత కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయండి

**ఎమ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి బోజుల సంతోష్ చారి**

**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 07**



అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఏఐసిటియు తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలను స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల సంఘటిత అసంఘటితరంగాలలో కార్మికుల హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ పోరాడుతుంది. ఈ దేశంలో ఉన్నటువంటి కార్మికుల హక్కులకై పోరాడుతున్న ఏకైక సంఘంఏ ఐ సి యు టి రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసోంపల్లి శ్రీనివాస్,విద్యాసాగర్, ఎజ్జ సంజీవ్, కార్తీక్, రంజిత్, జావేద్, చిగురు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా కోసం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన రైతు రక్షణ సమితి నాయకులు



**తొలి సమయం, ఎల్కతుర్తి అక్టోబర్ 07**
రైతు భరోసా 15000 రూపాయలు, ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు వినతి పత్రం ఇచ్చిన రైతు రక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్ ఈ సందరరేగా కిషన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, రైతుల కష్టాన్ని ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రుణమాఫీ చేసి, రైతు భరోసా అందజేయాలని కోరారు.

## మోస పోతినే మనసా లవ్ సాంగ్ చిత్రీకరణ



**తొలి సమయం, అక్టోబర్ 07**
మండలంలోని వెన్నంపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో గద్దల బండ ప్రాంతంలో సోమవారం మనపల్లె మస్తి యుట్యూబ్ చానల్ సమర్పణలో లవ్ సాంగ్ మోస పోతినే మనసా సాంగ్ చిత్రీకరణ పూర్తి చేసినట్లు లిరిక్స్ రైటర్,సింగర్ అనపురం రమేశ్ గౌడ్ తెలిపారు.పాట ను విష? రాయగా,సచిన్ మ్యూజిక్ చేయగా, హనుమంత్ యాదవ్ పాడారు.నటీనటులుగా బుర్ర నటరాజ్,నరేష్, రాజు,శ్రీ స్వప్న,శ్రీకాంత్,బాల నటులు నటించారు.మేకప్ శ ృతి,డిఓపి హరీష్ పటేల్ (ఓ పిలగ వెంకటేష్) డైరెక్టర్ గా ఆరెల్లి రాజు చేశారు.ఈ కార్యక్రమాన్ని వెన్నంపల్లి తాజా మాజీ సర్పంచ్ అబ్బిడి పద్మ రవీందర్ రెడ్డి,పాక్స్ చైర్మన్ బిళ్ళ వెంకటరెడ్డి, పాక్స్ మాజీ చైర్మన్ సారబుడ్ల రాజిరెడ్డి ల చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.సాంగ్ చిత్రీకరణ కు సహకరించిన,క్యాసం రమేశ్,మాజీ ఎంపిటిసి సారబుడ్ల అరుణ,రామారపు వెంకటేష్,దోనికేన ప్రవీణ్, ఆరెల్లి శ్రీనివాస్,జుబేదా,శివం స్టూడియో శ్రీనివాస్,సంపత్ వెన్నంపల్లి,గ్రామస్తులకు అనపురం రమేశ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పాటను మనపల్లెమస్తీ యూట్యూబ్ చానల్ లో త్వరలో రిలీజ్ చేయన్నట్లు అనపురం రమేశ్ గౌడ్ తెలిపారు.

## పెరుగుతున్న సిమెంట్ ధరలు

**నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం**

**న్యూఢిల్లీ,అక్టోబర్7** దేశంలో ఇప్పుడంతా ధరల సీజన్ నడుస్తోంది. ఏ వస్తువైనా పెరగడమే తప్ప దిగిరావడం లేదు. ఇప్పుడు ఉల్లిపాయ, టమాటా మొదలు సిమెంట్ ధరలు కూడా పెరుగుతున్నాయి. కూరగాయలకేనా..మాకు లేదా అంటూ సిమెంట్ కంపెనీలు ధరలు పెంచేస్తున్నాయి. నిర్మాణ కార్యక్రమాలుపెరగడంతో, సిమెంట్‌కు డిమాండ్ పెరిగి, సిమెంట్ ధరలు కూడా పెరిగాయి. ఈ ఏడాది, నైరుతి రుతపవనాల వల్ల దేశవ్యాప్తంగా మంచి వర్షాలు కురిశాయి. చాలా ప్రాంతాలను వరదలు చుట్టుముట్టాయి. ఆ ప్రత్యక్ష ప్రభావం నిర్మాణ కార్యకలాపాలపై పడింది. సాధారణంగానే వర్షాకాలంలో నిర్మాణ పనులు నిదానంగా సాగుతాయి. ఈ ఏడాది నైరుతి సీజన్‌లో వర్షాలు ఎక్కువగా కురవడం వల్ల నిర్మాణాలు మరింత తగ్గి ..ఓ రకంగా చెప్పాలంటే ఆగిపోయాయి. ఇప్పుడు, మాన్‌సూన్ సీజన్ ముగియడంతో దేశంలో నిర్మాణ పనులు మళ్లీ ఊపందుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా నివాస గృహాలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, అపార్ట్ మెంట్లు, రహదారులు, కర్మాగారాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు వంటివి చురుగ్గా ప్రారంభమయ్యాయి. ఫలితంగా సిమెంట్‌కు డిమాండ్ బాగా పెరిగింది. డిమాండ్ పెరిగే సరికి, సిమెంట్ కంపెనీలు రేట్లను కూడా పెంచాయి. సిమెంట్ బస్తా ధర రూ. 10 నుంచి రూ. 30 వరకు పెరిగింది. పెరిగిన రేట్లు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. దీంతో, వ్యక్తిగత నివాసాల నిర్మాణం నుంచి భారీ ప్రాజెక్టుల వరకు నిర్మాణ వ్యయం పెరుగుతోంది. ఏ నిర్మాణంలోనైనా సిమెంట్‌ది కీలక పాత్ర. సిమెంటు ధర పెరగడంతో నిర్మాణ వ్యయం పెరిగే పరిస్థితి ప్రతి ఏటా కనిపిస్తోంది. వాస్తవానికి, వేసవి కాలంలో నిర్మాణ కార్యక్రమాలు పీక్ స్టేజ్‌లో జరుగుతుంటాయి. అయితే, ఈ సంవత్సరం వేసవిలో మన దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడం, దేశవ్యాప్తంగా ఎన్నికల హడావిడి, ఆ తర్వాత వర్షాకాలం ప్రారంభం కావడంతో దేశంలో కొన్ని నెలలపాటు నిర్మాణ కార్యకలాపాలు మందగించాయి. నిర్మాణ కార్యకలాపాలు స్తబ్ధుగా మారడంతో సిమెంట్ డిమాండ్ కూడా తగ్గింది. ఇది సిమెంట్ రేట్లపై ప్రభావం చూపింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101